

మీ బానిసత్వాన్ని మీరే పోగొట్టుకోవాలి.. అందుకే దేవుడు మీద కానీ మహానుభావుల మీద కానీ ఆధారపడవద్దు

- బీఆర్ అంబేద్కర్

REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 | సంచిక : 137 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (12-03-2023) | పేజీలు : 6

# బీసీలంటే బ్యాక్ వర్డ్ క్లాస్ కాదు... బ్యాక్ బోన్ క్లాస్


- ఆశించే స్థాయి నుంచి శాసించే స్థాయికి ఎదగాలి
- జనసేన గెలుపు... బీసీల గెలుపు
- ఆర్థిక పరిపుష్టితోనే రాజకీయ సాధికారిత సిద్ధిస్తుంది. .
- బీసీలు, దళితులు, కాపులు కలిస్తేనే రాజ్యాధికారం తథ్యం
- తెలంగాణలో 26 కులాలకు బీసీ స్టేటస్ తొలగిస్తే ఒక్క నాయకుడూ మాట్లాడలేదు
- దీనిపై బీఆర్ఎస్ వివరణ ఇవ్వాలి
- బీసీ కార్పొరేషన్ల పదవులు స్టిక్కర్లకే పరిమితమయ్యాయి.
- మంగళగిరిలోని బీసీ సంక్షేమ సమావేశంలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్



**మంగళగిరి, (జనస్వరం) :** బీసీలంటే బ్యాక్ వర్డ్ క్లాస్ కాదు... బ్యాక్ బోన్ క్లాస్ అని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అన్నారు. బీసీలు ఆశించే స్థాయి నుంచి శాసించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. బీసీలు తమ హక్కుల కన్నా ముందు ఐక్యత సాధించాలని, ఆర్థిక పరిపుష్టి సాధించిన రోజున రాజ్యాధికారం తప్పక సిద్ధిస్తుందన్నారు. బీసీలకు ఆర్థిక పరిపుష్టి, రాజ్యాధికార సాధన కోసం జనసేన కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. శనివారం మంగళగిరి పార్టీ కార్యాలయంలో బీసీ సంక్షేమంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "బీసీ కులాలు అంటే ఉత్పత్తి కులాలు. భారతదేశ సంస్కృతికి వెన్నెముక. అత్యధిక సంఖ్యా బలం ఉండి కూడా నేటికీ దేహీ అనే స్థితిలో ఉండటం బాధాకరం. అత్యధిక బీసీలు ఉన్న చోట మిగతా కులాలకు చెందిన వ్యక్తులు గెలుస్తున్నారు. బీసీల అనైక్యతే మిగతా వారికి బలం, బీసీలు హక్కుల కంటే ముందు ఐక్యత సాధించాలి. బీసీలకు సాధికారత రావాలంటూ ఇంత వరకు మాటలు చెప్పే నాయకులనే మీరు చూశారు. చేతలను చూపించే నాయకత్వాన్ని నేను చూపిస్తాను,

**50 ఏళ్లు అయినా ఆ కాంబినేషన్ కుదరలేదు.**

రామ్ మనోహర్ లోహియా 'క్యాస్ట్ ఇన్ ఇండియా' అనే పుస్తకంలో ఆంధ్రప్రదేశ్ కుల రాజకీయాల గురించి ప్రస్తవించారు. బీసీలు, దళితులు, కాపులు కలిస్తే రాజ్యాధికారం ఇంక ఎవరికీ దక్కదని రాశారు. ఆ పుస్తకం 1964లో రాశారు. ఇప్పటికి దాదాపు 50 ఏళ్లు. పూర్తయ్యింది. అయినా ఆ కాంబినేషన్ నేటికీ కుదరలేదు. నిజంగా ఆ కాంబినేషన్ కుదిరితే మాత్రం బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు.. దేహీ అనే స్థాయి నుంచి శాసించే స్థాయికి ఎదుగుతారు. పోరాటం చేసినప్పుడు కలిసి వచ్చే 145 బీసీ కులాలు... బీసీ వ్యక్తిని గెలుపించుకోవడానికి ఎందుకు నిలబడలేకపోతున్నాయి? గత సార్వత్రిక ఎన్నికల్లో విజయవాడ పశ్చిమ సీటు పొత్తుల్లో భాగంగా వేరే పార్టీ అడిగితే: పట్టుబట్టి మరి మన బీసీ సోదరుడు అయిన పోతిన మహేష్ కు ఇచ్చాను.




## ఆస్ట్రేలియాలో ఆవిర్భావ వేడుకలకు నాగబాబు

**అమరావతి, (జనస్వరం) :** ఆస్ట్రేలియాలో స్థిరపడిన ప్రవాస జనసైనికులు, వీర మహిళల ఆధ్వర్యంలో నిర్వహించనున్న జనసేన పార్టీ 10వ ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరయ్యేందుకు జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు కొణిదెల నాగబాబు బుధవారం హైదరాబాద్ నుంచి ఆస్ట్రేలియా బయలుదేరారు. ఆస్ట్రేలియాలోని సిడ్నీ, మెల్ బోర్న్, బ్రిస్బేన్ తదితర ముఖ్య నగరాల్లో వారం రోజుల పాటు జరగనున్న ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో నాగబాబు పాల్గొని ప్రసంగిస్తారు. ముఖ్య కార్యకర్తలతో ముఖాముఖి సమావేశాల్లో పాల్గొంటారు. జనసేన పార్టీ నాయకులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, హైపర్ ఆది నాగబాబుతో కలిసి ఆస్ట్రేలియాలో జరుగనున్న జనసేన ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో పాల్గొంటారు.



# జనాభా నిష్పత్తిన న్యాయం చేస్తేనే సామాజిక న్యాయం సిద్ధిస్తుంది

- బీసీలను వైసీపీ ఓట్లు వేసే యంత్రాలుగా మార్చేసింది.
- హక్కులు అడుగుతామనే కుల గణన చేపట్టడం లేదు
- స్థానిక సంస్థల్లో 16 వేల పదవులు బీసీలకు దూరం చేశారు
- కార్పోరేషన్ల పేరిట పనికిమాలిన పదవులిచ్చి చేతులు దులుపుకున్నారు.
- సబ్ ప్లాన్ నిధులు అడిగితే ఫించన్లు.. అమ్మ ఒడి లెక్కలు చూపుతున్నారు.
- వైసీపీ మోసాన్ని ప్రశ్నించకుంటే బీసీల జీవితాలు మారవు
- అర్థ రూపాయికి ఓటు అమ్ముకోవడం మానేలా అవగాహన కల్పించాలి.
- జనసేన పార్టీ బీసీ రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు
- ఆవిర్భావ సభలో బీసీ డిక్లరేషన్ ప్రకటిస్తామన్న పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్

**మంగళగిరి, (జనస్వరం) :** జనాభా ప్రాతిపదికన హక్కులు అడుగుతామనే ఈ ప్రభుత్వాలు కులగణన అనే అంశాన్ని పక్కన పెట్టాయని, బీసీలను కేవలం ఓట్లు చేసే యంత్రాలుగానే ఈ ముఖ్యమంత్రి చూస్తున్నారని జనసేన పార్టీ ఆధ్వర్యంలో జరిగిన బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు బీసీ సంఘాల నాయకులు స్పష్టం చేశారు. స్థానిక సంస్థల రిజర్వేషన్లలో కోత పెట్టి 16 వేల పదవుల్ని బీసీలకు దూరం చేశారని, పనికిమాలిన కార్పోరేషన్లతో 600 పదవులు ఇచ్చి చేతులు



దులుపుకున్నారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రశ్నించకపోతే బీసీల జీవితాలు మారవన్నారు. బడుగు, బలహీన వర్గాల ఓట్లతో ప్రధానులు, ముఖ్యమంత్రులు అవు తున్నా బీసీల జీవితాల్లో మార్పు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జనాభా నిష్పత్తి ప్రకారం న్యాయం జరిగిన నాడే సామాజిక న్యాయం సిద్ధిస్తుందని తెలిపారు. సబ్ ప్లాన్ నిధులు అడిగితే ఫించన్లు. అమ్మ ఒడి లెక్కలు చూపుతున్నారన్నారు. కులగణన గురించి అడిగితే ఈ నాయకులు అధికారంలోకి రాక ముందు ఒకలా.. అధికారం వచ్చాక ఒక రకంగా మాట్లాడుతున్నారన్నారు. అర్ధ రూపాయికి ఓటు అమ్ముకోవడం మానుకున్నప్పుడే ఇలాంటి పరిస్థితుల్లో మార్పు వస్తుందని తెలిపారు. గ్రామ స్థాయిలో అవగాహన కల్పించే బాధ్యత జనసేన పార్టీ తీసుకోవాలని కోరారు. శనివారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో మంగళగిరి పార్టీ కార్యాలయంలో బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు బీసీ సంఘాల నాయకులు పాల్గొని సమస్యలపై ప్రసంగించారు. అనంతరం నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "బీసీల సాధికారతకు వినియోగించాల్సిన నిధుల్లో ఈ ప్రభుత్వం రూ. 10 వేల కోట్లు దారి మళ్లించి తీవ్ర అన్యాయం చేసింది. మార్చి 14వ తేదీ జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున పవన్ కళ్యాణ్ బీసీ డిక్లరేషన్ ప్రకటిస్తారన్నారు.

**కులాల విభజనతో చిన్నాభిన్నం చేస్తున్నారు - కేసన శంకర రావు**

బీసీ సంక్షేమ సంఘం నాయకులు కేసన శంకర రావు మాట్లాడుతూ "పాలకులు బీసీలను కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నారు. జనాభా నిష్పత్తి ప్రకారం అభివృద్ధి జరిగితేనే సామాజిక అభివృద్ధి సాధ్యపడుతుంది. జనాభా నిష్పత్తిన అభివృద్ధి చేసే ఉద్దేశం ఏ రాజకీయ పార్టీలో కనబడడం లేదు. కుల గణాంకాలు లేకపోవడం వల్ల అన్ని విధాలుగా నష్టపోతున్నాం. మండల కమిటీ సిఫార్సుల అమలు కోరితే అధికారంలోకి వచ్చే ముందు ఒక రకంగా వచ్చాక ఒక రకంగా మాట్లాడుతున్నారు. నివేదికలు పక్కన పెట్టి ఎన్నికల సమయంలో ఊకదంపుడు ఉపన్యాసాలతో పబ్బం గడుపుకుంటున్నారు. బలహీన వర్గాలకు రాజ్యంగం ఇచ్చిన హక్కుల్ని కాలరాస్తున్నారు. కార్పోరేషన్ల పేరిట కులాలను చిన్నాభిన్నం చేస్తున్నారు" అన్నారు.

**వ్యక్తిగత కేసుల గురించి పది నిమిషాల్లో స్పందిస్తారు - క్రాంతి కుమార్**

బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం అధ్యక్షులు కె. క్రాంతి కుమార్ మాట్లాడుతూ "స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ ప్రభుత్వ నిర్వాకానికి 16 వేల నాయకత్వాన్ని బీసీలు కోల్పోయారు. కోర్టు అడిగితే ప్రభుత్వం నుంచి స్పందన లేదు. వ్యక్తిగత కేసుల గురించి పది నిమిషాల్లో స్పందిస్తారు. బీసీలకు న్యాయం చేసే అంశం మీద మాత్రం వైసీపీ ప్రభుత్వం స్పందించలేదు. 93 బీసీ కులాలను 143 కులాలుగా మార్చారు. వై.ఎస్.రాజశేఖర రెడ్డి హయాంలోనే బీసీ కులాలు చెల్లాచెదురయ్యాయి. ఇప్పుడు 56 కార్పోరేషన్లు పెట్టి మరోసారి చెల్లాచెదరు చేశారు. ఏ కమిషన్ సిఫార్సుల మేరకు విడగొట్టారో తెలియదు. బీసీలకు ఏ ప్రభుత్వం సరైన ప్రాధాన్యత ఇవ్వరు. ఇప్పుడున్న కూడా సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదు. బీసీలు ఉద్యమిస్తున్నా ప్రభుత్వాల్లో చలనం. రావడం లేదు. జీరో బడ్జెట్ రాజకీయాలతోనే ఇలాంటి పరిస్థితులు మారుతాయ"ని అన్నారు.

**ఓటును నమ్ముకుంటే సమస్యలు ఉండవు - ముత్యాల**

మాజీ వైస్ ఛాన్సలర్ ముర్రు ముత్యాల నాయుడు మాట్లాడుతూ "అన్ని సమస్యలకు ఓటును అమ్ముకోవడమే కారణం. ఓటును నమ్ముకుంటే ఇన్ని సమస్యలు ఉండవు. డబ్బు తీసుకుని ఓటు వేయకుండా ప్రజల్లో చైతన్యం

# సముద్ర గర్భంలో చోళ నగరం “పూంపుహార్”



చోళుల శిల్పకళా నైపుణ్యం రణరంగ బీభత్సం, అద్భుతం, అమోఘం, అనిర్వచనీయం. పేరుకు సామాన్యులే అయినా అసామాన్య కార్యకలాపాలకు పెట్టిందే పేరుగా నిల్చే ఎన్నో దివ్య దేవాలయాలు కోకొల్లలుగా ఎన్నో నిక్షిప్తమై ఉన్నాయి తమిళనాట. అలాంటి ప్రాంతాల్లోని ఒక్కటే ఈ ‘పూంపుహార్’ గురించిన చరిత్ర తెలుసుకోవడం ఎంతో ముఖ్యం.

**“పూంపుహార్” నగరం చారిత్రక సంపద**

ఇది వినటానికి కొంత వింతగా ఉన్న చాలా సంవత్సరాల నాటి చరిత్ర కలిగి ఉందని కొందరు చరిత్రకారులు, శాస్త్రవేత్తలు చెప్పుతే, లేదు దేవతల కాలంనాటిదేనని ఆధ్యాత్మిక పండితులు చెప్పుతున్నారు.ఒక పురాణం ప్రకారం దేవతల రాజైన ఇంద్రుడు రాక్షసులతో చేసే భీకర యుద్ధంతోగాను, భయంతో పరుగులు పెడుతున్న సమయంలో ఈ ప్రదేశంలో విశ్రాంతికాగి, ఆ ప్రాంతాన్ని చూసి తన్మయత్వంతో అక్కడ తన సైన్యాన్ని నిలిపి సెదతీరారట. ‘ముచుకుంద’ చక్రవర్తి అనే చోళరాజు ఇంద్రుడికి చాలా ఆప్తుడు. ముఖ్యంగా ఆయనకు విష్ణుభక్తుడిగా మంచి పేరుంది. అతను చేసిన పవిత్రకార్యం వలనే ‘సప్త విటంక స్థలం’ ఏర్పాటు చేయబడినదని నానుడి ఉంది. అలాంటి మహారాజు ఒకానొకరోజు ఇంద్రుడు సైన్యం సేదతీరే సమయంలో ఆయన మీదికి ఉబికి వచ్చిన రాక్షసమూకల నుండి అతన్ని కాపాడి ఇంద్రుడికి ‘అమరావతి’ దారణ చూపించడట. అంతేకాకుండా ఆ దారిగుండా రాక్షసులు ఇంద్రునిలోకమైన అమరావతికి చేరకూడదనే భావనతో సుమారు 3600 సంవత్సరాలు తిండి, నిద్రాహారాలు మానేసి మరీ కాపల కాయడంతో ఆశ్చర్యానికి లోనయ్యారట ఇంద్రుడు. మాటిచ్చిన మాత్రాన ఇంతటి సాహసానికి ఒడిగట్టిన ఆ ముచుకుంద మహారాజు ఎంతటి సత్యపరుడు. ఇతనికి ఏదో రకంగా మేలు చేయాలని తలచి దేవత స్థానాల రూపకర్త ‘ది ఇంజనీర్స్ ఆప్ గాడ్స్’గా చెప్పబడే విశ్వకర్మను ముచుకుంద రాజ్యానికి కొంగు బంగారంలా ఇచ్చే ‘మహా రేవు పట్టణాన్ని’ నిర్మించాలని ఆదేశించరట. అందుకు తగ్గట్టుగానే విశ్వకర్మ ఒక అనంతమైన రేవు పట్టణాన్ని నిర్మించి ఇచ్చి,ఆ ప్రదేశాన్ని ‘లక్ష్మీ నివాస స్థలం’గా తీర్చిదిద్దారట. ఇదేమి మాయ అనుకొనేలోపే ఆ ప్రాంతం అంత ధగధగమాణీయంగా వెలిగిపోవటం చూసి అసూయ చెందారట దేవతలు సైతం.

**శాస్త్రీయ వివరణ ప్రకారం**

ఇదీలా ఉండగా శాస్త్రీయ వివరణ ప్రకారం సుమారు 2000 సంవత్సరాల క్రితం నిజంగా ఒక రేవు పట్టణం ఉండేదని, కాలక్రమేణ సంభవించే ప్రకృతి వైపరీత్యాలు, సునామీలు మొదలైన కారణాల వల్ల ఆ నగరం సముద్ర గర్భంలో చేరిపోయిందని, ఆ కాలంనాటి చోళరాజులు తమ వ్యాపార వర్తక రంగాలకుగాను ఈ ప్రదేశాన్ని విరివిగా ఉపయోగించేవారని రోమ్, గ్రీక్, చైనాలాంటి అఖండ సామ్రాజ్యాలతో వ్యాపార లావాదేవీలు జరుపుకుంటూ, వారి నావలకు చిల్లులు పడేంత నిల్వాలని తెచ్చుకొనేవారని చెపుతున్నారు. ఇది నిజమా, కదా? అనే సందేహాన్ని నివృత్తి చేసే దశలో ‘నేషనల్ ఇనిస్ట్యూట్ ఆఫ్ ఓషినోగ్రఫీ’, ‘మరీన్’ ఆర్క్యాలాజిస్టులు సైతం ఎన్నో పరిశోధనలు సముద్ర గర్భంలోకి వెళ్లి చేశారని, భారత ప్రభుత్వం ఈ విషయాన్ని చిన్నదిగా తీసుకోవటం అస్సలు మంచిది కాదని, ఏదో తెలియని నిధి లోపల ఉందని తెలియజేయడంతో ‘పూంపుహార్’ వృత్తాంతం వార్తల్లోకి 2005 సంవత్సరంలో సంచలనం రేపింది.

**పూంపుహార్ నగరం అంతుచిక్కని కోణాలు**

శ్రీకృష్ణుడి ‘ద్వారకా నగర’ విశేషాలను అర్థం చేసుకోవడానికే నానా తంటాలు పడిపోతున్న ప్రభుత్వానికి ఇప్పుడు ‘పూంపుహార్’ నగరం ఒక సరికొత్త సమస్య తలనొప్పిగా మారిందని చెపుతున్నారు అధికారులు. లోపల ఏముందో తెలుసు. పోనీ వదిలేద్దామా? అనుకుంటే అమూల్యమైన సంపద భారత ప్రభుత్వ ఖజానాకు కాకుండా పోతుందనే మీమాంస కలిచి వేయడంతో ఏమి చేయ్యాలో అర్థం చేసుకోలేక తికమక పడుతున్నారు ప్రభుత్వ అధికారులు. మరో పక్క గోవాకు చెందిన కొందరు ప్రభుత్వ అధికారులు, ఇంకొంత మంది గజ ఈతగాళ్ళు తమ నైపుణ్యాలను మిళితం

## ఎడిటోరియల్

చేసి ‘పూంపుహార్’ నగరం లోగుట్టును తెలుసుకొనేందుకు ప్రయత్నం చేయడం ప్రారంభించారు. ‘మణి మేఖలై’ తమిళ ప్రాచీన గ్రంథంలో ఎన్నో అబ్బురపరిచే ప్రదేశాలు విశేషంగా ఉన్నాయి. ఈ ప్రదేశం గురించి తమిళనాడులో ప్రాచుర్యం పొందిన ‘కనాగి’కథ ఆధారంగా రూపుదిద్దుకున్న ఎన్నో అబ్బురరమైన విషయాలను, అందులోని ‘పూంపుహార్’ నగరం ఎలాంటిదో అనే విశేష అంశాలను గురించిన ఎన్నో పరిశోధనలు జరిగాయి. ఎలాంటి గొప్ప చోళులు నిర్మించుకున్న పూంపుహార్ నగరం ఎంతో అద్భుతమైన శిల్పకళా నైపుణ్యాలను సంతరించుకుంది. ఇంతటి మహత్తరమైన సంపదను లోకానికి పరిచయం చేయాలన్న తపన ఉధృతంగా ఉండటం,మరొక విషయం ఏమిటంటే శ్రీకృష్ణుడు నిర్మించిన ద్వారకా నగరం ఎంతటి ప్రాశస్త్యాన్ని పొందినదో మన అందరికి తెలుసు. అలాంటి నగరాన్ని మించిపోయేలా చోళులు ‘పూంపుహార్’ నగరం అంతా అత్యద్భుతంగా శిల్పకళా రూపాలతో వివిధ ఆకారాల భంగిమలతో ఆకట్టుకునే చిత్రాలతో యాత్రికులను మైమరిపిస్తోంది ఈ ‘పూంపుహార్ నగరం’ విన్యాసాలు. చోళులు ఎవరో కాదు. నిక్కచ్చిగా తెలుగు రాష్ట్ర రాజులుగా చరిత్రలో పేరెన్నిక కలిగినవారు. వీరి చరిత్ర అజరామమం. ఇలాంటి చరిత్రను ప్రపంచానికి మరింతగా చేరువ చేయడంలో చరిత్రకారులు విఫలం కావడం ఆశ్చర్యానికి లోనవ్వక తప్పదు. ప్రపంచంలో ఇంతగొప్పగా పరిపాలించిన చోళుల చరిత్ర మరెక్కడా కనిపించలేదనడంలో ఎటువంటి సందేహం లేదు. కానీ లేని చరిత్రలను ఉన్నట్టుగా చిత్రీకరించిన మేధావులు ఇప్పటికైనా కళ్ళు తెరిచి నిజమైన చరిత్ర ఆనావాళ్లను తవ్వి బయటకు తీసుకువస్తే భారతీయ రాజ వంశాల చరి త్ర భవిష్యత్ తరాలకు ఒక దీపస్తంభంలా వెలుగులు నిం పుతుంటుంది. అప్పుడే చరిత్రను చరిత్రలాగా అందించే మేధావులుగా చరిత్రలో మిగిలిపోతారు. లేదంటే సమాజంలో మరుగున పడిపోతారు అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.

**- డా.ఓర్సు రాయలింగు**
**9849446027**



# ఇళ్ల పట్టాలు ఇచ్చి స్థలాలు చూపని జగన్ రెడ్డి ప్రభుత్వ నిర్వాకం

## నలిశెట్టి శ్రీధర్

**ఆత్మకూరు (జనస్వరం) :** సంగం మండలం సిద్ధిపురం పంచాయతీ అనసూయ నగర్ కు చెందిన ఇళ్ల స్థలాల బాధితులు, జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు దాడి భాను కిరణ్ మరియు స్థానిక నాయకులతో కలసి ఈరోజు ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్ సంగం మండల తహశీల్దార్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నలిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వానికి అసత్యాలతో ప్రజలను మభ్య పెట్టడమే ఒక అజెండగా మారింది. దీనికి ఉదాహరణ, గత సంవత్సరం జరిగిన గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా అనసూయ నగర్ లో స్థానిక శాసనసభ్యులు పంపిణీ చేసిన ఇళ్ల పట్టాలకు ఇప్పటివరకు ఇళ్ల స్థలాలను కేటాయించకపోవడమే. ప్రభుత్వ రికార్డుల్లో మాత్రం సుమారు 33 మంది అనసూయ నగర్ కు చెందిన పేద ప్రజలకు రెండు లక్షల రూపాయల విలువచేసే ఇళ్ల స్థలాలను మంజూరు చేసినట్లు చూపుతున్నారు. వాస్తవ పరిస్థితుల్లో వారు ఎవరికి ఇప్పటివరకు ఇళ్ల స్థలాలను కేటాయించలేదు. ఈ విషయమై స్థానిక బాధితులతో కలిసి ఆత్మకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ సంగం మండల తాసిల్దార్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. పదే పదే అభివృద్ధి వికేంద్రీకరణ మంత్రాన్ని జపించే ఈ ప్రభుత్వం వాస్తవ రూపంలో అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తుంది అనే దానికి ప్రత్యక్ష ఉదాహరణగా సంగం మండల కేంద్రంలో ఏర్పాటు చేసి కొంతకాలం ఇక్కడే నడిపిన ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా కేంద్రాన్ని ఆత్మకూరు పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణానికి తరలించడమే. దీని కారణం పారిశ్రామిక శిక్షణ కేంద్రానికి సంబంధించి భవన నిర్మాణానికి ఈ ప్రభుత్వం నిధుల కేటాయింపులో చూపిన అలసత్వమే. ఇది



ఏ విధమైన అభివృద్ధి వికేంద్రీకరణో పాలకులే తెలియజేయాలి. అంతేకాకుండా ఈ ప్రభుత్వ పాలనలో ఆత్మకూరు అనేక విధాలుగా దోపిడీకి దగా కి గురి కావడం జరిగింది. దశాబ్దాల పోరాటాల ఫలితంగా తెచ్చుకున్న నడికుడి శ్రీకాళహస్తి రైల్వే మార్గం నిర్మాణ పనులను ఈ ప్రభుత్వ హయాంలో పూర్తిగా నిలిపివేయడం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఒప్పందంలో భాగంగా ఈ రైల్వే మార్గ నిర్మాణ పనులకు అయ్యే ఖర్చులో సగం ఖర్చు రాష్ట్ర ప్రభుత్వం భరించాలి మరియు అందుకు అవసరమైన భూమిని రాష్ట్ర ప్రభుత్వమే సేకరించి రైల్వే శాఖకు అప్పజెప్పాలి. 2020 సంవత్సరం నాటికే పూర్తి కావాల్సిన ఈ రైల్వే ప్రాజెక్టు,ఈ ప్రాంత అభివృద్ధి పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య కారణంగా నేటికీ పూర్తికాలేదు. ఇందుకు కారణం నెల్లూరు జిల్లాలో ఈ రైల్వే ప్రాజెక్టుకు అవసరమైన భూమిని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించలేదు సరి కదా రాష్ట్ర ప్రభుత్వ వాటాగా చేయవలసిన నిధులను కూడా విడుదల చేయలేదు. దీని కారణంగా ప్రతి సంవత్సరం కేంద్ర ప్రభుత్వం తనవంతుగా విడుదల చేస్తున్న నిధులు కూడా నిరుపయోగంగా మారాయి. అంతే కాకుండా నియోజకవర్గ మెట్ట ప్రాంత వాసుల దశాబ్దాల కళ అయిన ఆనం సంజీవరెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ఈ ప్రభుత్వ హయాంలో రివర్స్ టెండరింగ్ పేరుతో మూలన పడేసింది. ఎప్పటికీ పూర్తి అవుతుందో తెలియక రైతాంగం ఆందోళనకు గురవుతుంది. స్వాతంత్రం వచ్చినప్పుడు నుంచి నేటి వరకు పారిశ్రామికంగా ఆత్మకూరు నియోజకవర్గం దగాకు గురికాబడుతూనే వస్తుంది. మాజీ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి ఆత్మకూర్ సమీపంలోని నారంపేట వద్ద ఏర్పాటుచేసిన పారిశ్రామిక వాడలో అట్టహాసంగా శంకుస్థాపన కావించబడిన సెంచరీ ప్లైవుడ్ పరిశ్రమ ముఖ్యమంత్రి ఒత్తిడి కారణంగా బద్వేలుకు తరలించడం ఎంతో శోచనీయం. పరిశ్రమ ఏర్పడుతుంది మాకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయి అని ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న ఆత్మకూరు నియోజకవర్గ యువతకు ఈ ప్రభుత్వ హయాంలో తీరని అన్యాయం జరిగింది. నెల్లూరు జిల్లాలోనే అత్యధికంగా సుమారు 80 టీఎంసీల నిల్వ సామర్థ్యం కలిగిన సోమశిల జలాశయం సంగం బ్యారేజీ ఆత్మకూరు నియోజకవర్గంలోనే ఉన్నప్పటికీ నియోజకవర్గంలోని భూములలో సింహభాగం నేటికీ సాగునీరు నోచుకోక మెట్ట ప్రాంతాలుగా మిగిలిపోవడం అత్యంత శోచనీయం దుర్మార్గం. తమ కళ్ళ ముందున్న జలాశయాలు నీరునప్పటికీ అవి తమ భూములకు ఉపయోగపడకపోవడం రైతాంగాన్ని తీవ్ర ఆవేదనకు గురి చేస్తుంది. అంతేకాకుండా నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లన్నీ గుంతల మయమై ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా పాలకులు కళ్ళు తెరుసుకొని పై సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో జనసేన పార్టీ ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తుందని ఆత్మకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ నలిశెట్టి శ్రీధర్ పేర్కొన్నారు. ఇక ఈ కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గ ఉపాధ్యక్షులు దాడి భాను కిరణ్, సంగం మండల నాయకులు మావిళ్ళ ఆనందరావు, మోహన్ కృష్ణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్లోబల్ ఇన్వెస్టర్ల సదస్సు విఫలం కావడంతో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం : జయరాం రెడ్డి



**అనంతపురం (జనస్వరం) :** వైజాగ్ లో గ్లోబల్ ఇన్వెస్టర్ల సదస్సు విఫలం కావ డంతో రాష్ట్రప్రభుత్వం తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునే కోసం డైవర్ట్ పాలిటిక్స్ లో భాగంగా ఇప్పటం గ్రామంలో 120 అడుగుల రోడ్డు విస్తరణ పేరుతో అధి కార మదమెక్కి, రాష్ట్ర ప్రభుత్వం మరియు జగన్మోహన్ రెడ్డి దుర్మార్గాలని, దాష్టీ కాలనీ వ్యతిరేకిస్తున్నామని అననతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ జయరాం రెడ్డి ధ్వజమెత్తారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకొని విశాఖపట్నంలో ప్రజా సంపదను దాదాపు 175 కోట్లు ఖర్చుపెట్టి గ్లోబల్ ఇన్వెస్టర్ల సదస్సులు ఘనంగా ప్రారంభించింది. మొదటి రోజున వచ్చిన ప్రముఖ పారిశ్రామిక వేత్తలందరూ కేవలం ప్రారంభోత్సవానికి మాత్రమే వచ్చారు, ఇన్వెస్ట్ చేయడానికి రాలేదనేది రాష్ట్ర ప్రజలకు అర్థమయిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం గతంలో కొన్ని కంపెనీలకు భూములు కేటాయించింది వారిని కూడా వేదికపై తీసుకొచ్చి కొత్తగా ఎంఓయూలు చేసుకున్నట్లుగా అబూత కల్పనలు కల్పించే ప్రయత్నం చేసింది. సాయంత్రానికే ఆరు లక్షల ఉద్యోగాలు ఇస్తున్నట్లు గొప్పలు చెప్పుకుంటూ ఉంది? ఎంఓయూ చేసుకున్న కంపెనీలన్నీ ఎప్పుడు పరిశ్రమలు కట్టాలి? కట్టిన తర్వాతే కదా ఉద్యోగాలు వచ్చేది? అనే అంశం రాష్ట్ర ప్రజలకు అర్థం అయిపోయింది. ఇప్పటం గ్రామంలో రోడ్డు విస్తరణ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం 2022 మార్చి 14 జనసేన ఆవిర్భావ సభకు రైతులు స్థలమిచ్చారని వారి ప్రహరీ గోడల్ని కూల్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. కేవలం ఇప్పటం గ్రామంలోనే రోడ్డు విస్తరణ చేస్తారా రాష్ట్రంలో 13 జిల్లాల్లో ఉన్న రోడ్ల దుస్థితి ఏమని ఈ సందర్భంగా ప్రశ్నిస్తున్నాం? జనసేన పార్టీ రైతులకి అండగా ఉంటుందని తెలియజేస్తున్నాం. వైసీపీ ప్రభుత్వం, జగన్మోహన్ రెడ్డి గారు మీరు ఇప్పటంలో గ్రామంలో దౌర్జన్యాలకు, దాష్టికానాలకు భవిష్యత్తులో మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరిస్తున్నామని అన్నారు.

# జాబ్ క్యాలండర్ ఎంత అబద్ధమో..! పెట్టుబడులు కూడా అంతే అబద్ధం : కేతంరెడ్డి వినోద్ రెడ్డి

**నెల్లూరు సిటీ (జనస్వరం) :** జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 295వ రోజున 46వ డివిజన్ కాపువీధిలో జరిగింది. ఈ ప్రాంతంలో ప్రతి ఇంటినీ సందర్శించి సమస్యలను అధ్యయనం చేసిన కేతంరెడ్డి ఆ సమస్యల పరిష్కారం దిశగా తమవంతు పోరాటం చేస్తామని ప్రజలకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రెండేళ్ళ క్రితం పత్రికల్లో మొదటి పేజీలలో ఆకర్షణీయంగా వేసిన జాబ్ క్యాలండర్ తరహాలోనే ప్రస్తుతం ప్రకటించిన 13 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు ఉన్నాయన్నారు. ఆనాడు ప్రకటించిన జాబ్ క్యాలండర్లో ఏ ఉద్యోగాలు కూడా భర్తీ కాలేదని, ప్రతి ఏడాది జాబ్ క్యాలండర్ వేసి ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న మాట మడమ తిప్పి పోయిందని, అదే తరహాలో ఇంక ఎన్నికలకు ఏడాది కాలం ఉందనగా ప్రకటించిన 13 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులన్నీ గాలి మూటలే అని అన్నారు. ఎన్నికల ఏడాదిలో ఏమైనా ప్రకటిస్తే అదంతా డ్రామానే అని గతంలో ప్రకటించిన సీఎం జగన్ రెడ్డి గారు మరి ఈ డ్రామాల గురించి ఏమి చెప్తారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం ప్రజల్ని అమాయకులుగా భావించి ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని, ప్రజలేమంత అమాయకులు కారని, వచ్చే ఎన్నికల్లో వైసీపీకి గట్టిగా బుద్ధి చెప్పేందుకు, పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నారీస్వరం

# సంక్షోభంలోకి నెడుతున్న సంక్షేమ పథకాలు !!!

భారత రాజ్యాంగం ఆర్టికల్ 47 ప్రకారం “Duty of the state to raise the level of nutrition and the standard of living and to improve public health” అనగా (ఈ రాజ్యం యొక్క కర్తవ్యం ప్రజ లందరికీ పౌష్టికాహార విలువలనూ, ప్రజా ఆరోగ్యాన్ని పెంచడమూ, జీవన పురోగతిని పెంపొందించడం).

2014 జరిగిన రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నో రకాల మార్పులు జరిగాయి... ఆర్థికంగా లోటు ఏర్పడి, రాజకీయ అనిశ్చితి అనేది నెలకొన్నది.. 2014 ఎన్నికల తర్వాత ఎంతో అనుభవం, విజనరీ కలిగిన నాయకుడని ప్రజలు నమ్మి టీడీపీకి అధికారం అప్పచెపితే గ్రాఫిక్ మాయాజాలంతో అభివృద్ధి చేస్తామని మసిపూసి మారేడుకాయ చేసినట్లు నమ్మి ఓట్లేసిన వారిని నట్టేట ముంచారు... 2019 ఎన్నికల టిడిపి ప్రభుత్వాన్ని పాతాళానికి దించి వైసీపీ ప్రభుత్వానికి అధికారం కట్ట పెడితే నవరత్నాల పేరుతో అభివృద్ధి చేస్తుంది అనుకుంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని వైసీపీ ప్రభుత్వం అప్పుల నడిసముద్రంలో తోసేస్తుంది...

సంక్షేమం అంటే నవరత్నాలు అన్నట్టుగా వైసీపీ ప్రభుత్వంలో పరిస్థితి తయారైంది. ఇతర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వడం లేదు. ఈ ఏడాది బడ్జెట్‌లో కూడా అదే తీరు. ముఖ్యమంత్రి ప్రారంభిస్తామన్న వైఎస్ఆర్ కల్యాణ కానుక పథకానికి బడ్జెట్‌లో మోక్షం లభించలేదు. విదేశీ విద్య పథకం, వైఎస్ఆర్ విద్యోన్నతి పథకానికి ఒక్క పైసా కూడా కేటాయించలేదు. గత బడ్జెట్‌లో వివిధ సంక్షేమ పథకాలకు జరిపిన కేటాయింపులను పూర్తిగా ఖర్చు చేయలేదు. ఆయా శాఖలకు సం బంధించి అభివృద్ధి కార్యక్రమాలు, ఇతర సంక్షేమ కార్యక్రమాలకు నిధులు ఖర్చు చేయకుండా నవరత్నాలకు మళ్లించారు. బీసీ సంక్షేమ శాఖ పరిస్థితి కూడా ఇంతే. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖలకు గతంలో కేటాయిం చిన నిధులను కూడా పూర్తిగా ఖర్చు చేయలేదు.

తాము చేస్తే సంసారం.. వేరే వాళ్లు చేస్తే వ్యభిచారం అని ఓ సామెత ఉంటుంది. రాజకీయాల్లో దీన్ని వందకు వంద శాతం ఉపయోగించుకుంటారు రాజకీయ నేతలు. తాము చేసేది మాత్రం సంసారం అని.. ఇతరులు చేస్తే అది వ్యభిచారం అంటారు. తాము ఏదైతే చేశారని విమర్శించామో.. ఇప్పుడు అదే చేస్తూ.. మంచే చేస్తున్నామని వాదించడం కూడా రాజకీయాల్లో ఓ భాగం. ఇలాంటివి రివర్స్ రాజకీయాలు జరుగుతూ ఉన్నా ఏపీలో ఎక్కువగా కనిపిస్తూ ఉంటాయి. మూడేళ్ల కాలంలో వైసీపీ ప్రభుత్వం చేసిన అప్పుల గురించి కనీస సమాచారం ఇవ్వలేదు., టీడీపీ హయాంలో చేసిన అప్పుల గురించి చెప్పారు. ఆ లెక్క ప్రకారం ఐదేళ్లలో రూ. లక్షా పదివేల కోట్ల అప్పులు చేసింది. కార్పొరేషన్ల%ా% గ్యారంటీలు ఇలా అప్పుల లెక్కలన్నీ చెప్పారు. అవన్నీ పాత విషయాలే కానీ ప్రస్తుత ప్రభుత్వం చేసిన అప్పుల వివరాలు మాత్రం చెప్పలేదు. కానీ వారు చేసిన అప్పులన్నీ అవినీతికి వెళ్లాయని.. మేం చేసే అప్పు పేదవాళ్లకు వెళ్తోందని జగన్ ప్రకటించుకున్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో చేసిన అప్పులు అవినీతి కారణం టీడీపీ వారి జేబుల్లోకి వెళ్లాయని.. తాము మాత్రం అప్పులు చేసి జనం ఖాతాల్లో వేస్తున్నామని స్పష్టం చేస్తున్నారు. తమ ప్రభుత్వం ఎప్పుడూ ఎఫ్ఆర్‌బీఎం పరిమితి దాటలేదని.. కానీ చంద్రబాబు ప్రభుత్వం ప్రతీ ఏడాది నిబంధనలను దాటి రుణాలు తీసుకుందని, ఇలా చేసినందునే ఇప్పుడు ప్రభుత్వానికి రూ. 16,419 కోట్ల రుణం కోత పెట్టారు అని చెప్తున్నారు. దీని కోసం కేంద్రంతో యుద్ధం చేయాల్సి వస్తుందని జనాలను నమ్మిస్తున్నారు. అప్పుడు ఇలా ఇప్పుడు మీరెలా అంటూ అధోగతి అవుతున్నా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని రాష్ట్ర భవిష్యత్తును గాలికి వదిలేసి ఒకరి మీద ఒకరు బురద చల్లుకుంటూ కాలయాపన చేస్తున్నారు...

నవరత్నాల ముసుగులో వైసీపీ ప్రభుత్వం సామాన్యుడికి గుండెల్లో ఉంటుందన్న వైసిపి నాయకుల మాటలు వింటుంటే హాస్యాస్పదంగా ఉంది... సంక్షేమం పేరుతో అభివృద్ధి చేయకుండా అప్పులు తీసుకొచ్చి వాటిని జనానికి ఎన్ని రోజులు పంచి పెడతారు. వారికి వారే విమర్శ చేసుకోవాలి ఇతర రంగాల అభివృద్ధి గురించి సమస్యల గురించి ప్రశ్నిస్తే కరోనా కష్టాలన్నీ ఏకరువు పెట్టడం వైసీపీ ప్రభుత్వానికి అలవాటైపోయి ఉంది. సంక్షేమ క్యాలెండర్ అంటూ జగన్ రెడ్డి, ఒక్క అభివృద్ధి పనికి సంబంధించి క్యాలెండర్ విడుదల చేశారా ?? అదుపులేని అప్పులతో, పాలకుల అసంబద్ధ నిర్ణయాలతో 2.51 కోట్ల జనాభా ఉన్న శ్రీలంక అతలాకుతలం అవుతుంటే 5.2 కోట్ల జనాభా ఉన్న ఏపీ పరిస్థితి ఎలా మారవచ్చో ఊహించడం కష్టం. ఇకనైనా పాలకులు సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని సంక్షోభం వైపు నెట్టేయకుండా జాగ్రత్త పడితే మంచిది. అనవసర ఖర్చులు పెట్టడం బదులు ఆదాయ మార్గాలని పెంచుకునే ఆలోచన చేసి వుంటే ప్రజలు అవస్థలు తగ్గేవి. సంక్షేమం పేరుతో ఆ పథకాలకి డబ్బు కోసం అదే ప్రజల ఆరోగ్యాన్ని తాకట్టు పెట్టిన పాలకుల అసలు రూపం ప్రజలు తెలుసుకోవాలి.

– టీం నారీస్వరం

(మొదటిపేజీ తరువాయి)

# జనాభా నిష్పత్తిన న్యాయం చేస్తేనే సామాజిక న్యాయం సిద్ధిస్తుంది

వచ్చిన రోజున మార్పు సాధ్య పడుతుంది. అర్ధ రూపాయికి ఓటు అమ్ముకోవడం ఎంత తప్పో ప్రజలకు వివరించండి" అన్నారు.

**కాకి లెక్కలతో బడ్జెట్ లో కోత పెట్టారు : కోన తాతారావు**

పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ కోన తాతారావు మాట్లాడుతూ "వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలకు దక్కాల్సిన రాజ్యాంగపరమైన పదవుల్ని దూరం చేసేసింది. 43 శాతం మాత్రమే బీసీలు ఉన్నారని మభ్యపెడుతున్నారు. ఈ ప్రభుత్వానివి కాకి లెక్కలు. జనాభా ప్రాతిపదికన హక్కులు అడుగుతామనే కులగణన చేయడం లేదు. సబ్ ప్లాన్ నిధులు అడిగితే రంగు రాళ్ల పథకాల పేర్లు చెబుతున్నారు. పనికి రాని ముఖ్యమంత్రి కోటలో ఉన్నా పేటలో ఉన్నా ఒకటే. జగన్ రెడ్డి అదే కోవకి వస్తారు" అన్నారు.

**ఇక్కడ బీసీలు.. అక్కడ ఓసీలయ్యాం - పితాని బాలకృష్ణ**

పీఏసీ సభ్యులు పితాని బాలకృష్ణ మాట్లాడుతూ "ఆంధ్రప్రదేశ్‌లో బీసీలుగా ఉన్న శెట్టి బలిజల్ని తెలంగాణలో ఓసీలుగా మార్చారు. దీనిపై పవన్ కళ్యాణ్ అక్కడి ప్రభుత్వంతో మాట్లాడాలి. రియల్ ఎస్టేట్ దాహానికి అంతరించిపోతున్న తాటి, ఈత చెట్ల పెంపకానికి ప్రత్యేకంగా భూములు కేటాయించాలి" అన్నారు.

**రైతుల ఆత్మహత్యల తర్వాత చేనేత కార్మికుల ఆత్మహత్యలే ఎక్కువ - చిల్లపల్లి శ్రీనివాస్**

పార్టీ చేనేత వికాస విభాగం చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యల తర్వాత చేనేతల ఆత్మహత్యలే అధికం. గత ప్రభుత్వాలు గాని, ప్రస్తుత ప్రభుత్వం గాని చేసేతల్ని కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయి. పవన్ కళ్యాణ్ మాత్రమే బీసీల హక్కులు కాపాడుతారన్న నమ్మకంతో ఉన్నామన్నారు.

బీసీల బ్రాండ్ అంబాసిడర్ పవన్ కళ్యాణ్ - పోతిన మహేష్

విజయవాడ నగర అధ్యక్షులు పోతిన మహేష్ మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వం దెబ్బకి స్థానిక సంస్థల్లో బీసీలకు 16, 800 పదవులు దూరమయ్యాయి. బీసీ ద్రోహి జగన్ రెడ్డి. 56 పనికి మాలిన కార్పోరేషన్లు పెట్టారు. ఒక్క సామాజిక వర్గానికి కూడా రుణం ఇచ్చిన దాఖలాలు లేవు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క బీసీ జీవితం అయినా మారిందా? నామినేటెడ్ పదవుల్లో 5 శాతం కూడా బీజీలకు కేటాయించలేదు. ఈ ముఖ్యమంత్రికి రెడ్లు తప్ప చీసీలు గుర్తుకు రారు. జగనన్న కాలనీల ముసుగులో బీసీల ఆదీనంలో ఉన్న 6 వేల ఎకరాల అసైన్డ్ భూములు లాక్కున్నారు. బీసీలకు బ్రాండ్ అంబాసిడర్ గా శ్రీ పవన్ కళ్యాణ్ ఉంటే.. జగన్ రెడ్డి బీసీల ద్రోహిగా రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతారు"న్నారు.

మత్స్యకారుల సంక్షేమం గాలికి వదిలేశారు : నాయకర్

పార్టీ మత్స్యకార వికాస విభాగం చైర్మన్ బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ "వైసీపీ ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమం, అభివృద్ధికి ఎలాంటి స్థానం ఇవ్వటం లేదు. మత్స్యకారుల కోసం ఆలోచన చేసిన పార్టీ జనసేన. ఈ వర్గ యువత కోసం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేశాం. బీసీలకు వెన్నుదన్నుగా నిలిచాం" అన్నారు.

షేక్ లు, దూదేకుల్ని విడగొట్టి లెక్కలు చెబుతున్నారు : నాగుల్

షేక్ లు, దూదేకులు ఒక్కటే అయినా ఉద్దేశ పూర్వకంగా విడగొట్టి లెక్కల్లో చూపుతున్నారు. గత ప్రభుత్వంలో సమావేశం పెడితే నూర్ బాషాల అభివృద్ధికి సహకరిస్తామన్నారు. ఇప్పుడున్న జగన్ రెడ్డి మాటలు నమ్మి ఓటు వేశాం. ఇచ్చిన హామీలు అన్నీ.. గాలికవ వదిలేశారు. పవన్ కళ్యాణ్ అండగా ఉంటారన్న నమ్మకంతో మాట్లాడుతున్నా సామాజిక న్యాయం అంటే ఇప్పటి 5 శాతం ఓటు ఉన్న మమ్మల్ని చిన్న చూపు చూస్తున్నారు . చట్ట సభల్లో అడుగు పెట్టని వారికి అవకాశం ఇవాలని అన్నారు

**మాది సమాజానికి సేవ చేసే కులం - అన్నవరపు నాగమల్లేశ్వరరావు**

రజక సంఘం నాయకులు అన్నవరపు నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ.. మాది సమాజానికి సేవ చేసే కులం, ఎవరు హుందాగా కనిపించినా దాని వెనుక రజకుడి కష్టం ఉంది. ఇటీవల మా కులం మీద దాడులు పెరిగాయి. కేసుల్లో మాకు అన్యాయం జరిగినా జగన్ రెడ్డి ప్రభుత్వం నుంచి స్పందన లేదు. రాజకీయల్లో గెలుపు ఓటముల మీద మా జీవితాలు ఆధారపడేలా చేయడం ధర్మం కాదు. 5 శాతం ఉన్న మా పై చిన్న చూపు చూడడం అన్యాయం. 34 లక్షల మంది రజకులంతా పవన్ కళ్యాణ్ వెంట నడుస్తాం. మాకు న్యాయం చేయండి అని అన్నారు. జనసేన పార్టీ ప్రదాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు పాలవలస యశస్వి, బొమ్మిడి నాయకర్, రాయపాటి అరుణ, పోలాసపల్లి సరోజ, పలు కుల సంఘాల నాయకులు ప్రసంగించారు.

# బీసీలంటేనే బ్యాక్ వర్డ్ క్లాస్ కాదు... బ్యాక్ బోన్ క్లాస్

(మొదటిపేజీ తరువాయి)

ఆ సీటు కోసం అవసరమైతే పొత్తును కూడా వదులుకుందాం. అనుకున్నాను. అది నేను బీసీలకు ఇచ్చే విలువ.

**26 బీసీ కులాలను తొలగిస్తే ఎందుకు మాట్లాడలేదు?**

నన్ను రాజకీయంగా విమర్శించాలంటే బీసీలు, దళితులతో తిట్టిస్తారు. ఎందుకంటే క్షేత్రస్థాయిలో బీసీలు, కాపులు, దళితులు కొట్టుకోవాలని అలా చేస్తారు. ఈ పన్నాగం పన్నిన నాయకులు మాత్రం ఏ పార్టీలో ఉన్నా తిట్టుకోరు. విమర్శించుకోవడం కూడా చాలా చక్కగా విమర్శించుకుంటారు. తెలంగాణలో 26 బీసీ కులాలను బీసీ స్టేటస్ నుంచి తొలగించారు. అప్పుడు ఎందుకు బీసీలు ఉద్యమించలేదు? ఒక్క బీసీ నాయకుడైనా దీనిపై మాట్లాడారా? ఆ రోజు బలంగా మాట్లాడింది కేవలం జనసేన పార్టీ మాత్రమే, పోలినాటి వెలను, తూర్పుకాపు, కాళింగులను బీసీ స్టేటస్ నుంచి తొలగించారు. పోలినాటి వెలను సామాజికవర్గానికి చెందిన మంత్రి ధర్మాన ప్రసాదరావు కానీ, తూర్పు కాపు వర్గానికి చెందిన బొత్స సత్యనారాయణ కానీ, కాళింగ కమ్యూనిటికీ చెందిన స్పీకర్ గానీ ఎందుకు మాట్లాడలేదు. దీనిపై ప్రతి పార్టీ స్పందించాలి. ఏపీ రాజకీయాల్లోకి వస్తున్న బీఆర్ఎస్ పార్టీ దీనిపై వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఏడాదికి రూ. 10 వేలు ఇచ్చి కడుపు కొడుతున్నారు. బీసీల సంక్షేమానికి ఉపయోగించాల్సిన సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించారు. దాదాపు రూ.34 వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులు టీటీడీ బోర్డులో సగం పదవులు బీసీలకే 56 బీసీ కార్పొరేషన్ల పదవులు స్టిక్కర్లకే పరిమితమయ్యాయి. 36 మంది టీటీడీ సభ్యులు ఉంటే అందులో 'ముగ్గురు బీసీలకు మాత్రమే చోటు కల్పించారు, జనసేన పార్టీ అధికారంలోకి వస్తే టీటీడీ సభ్యుల్లో సగం మందిని బీసీలతో నింపుతాం. బీసీ సబ్ ప్లాన్ నిధులను ఒక్క రూపాయి కూడా దారి మళ్లించకుండా అట్టడుగు వ్యక్తికి చేరేలా కృషి చేస్తాం. బీసీలు రెండు కోట్ల మంది ఉంటే 4,37 లక్షల మందికి ఏడాదికి రూ. 10 వేలు ఇచ్చి వాళ్ల భవిష్యత్తను కొనేస్తున్నారు. జీవో నెం 217 తీసుకొచ్చి మత్స్యకారుల కడుపుకొట్టారు. మనకు న్యాయం చేయని జీవో చిత్తుకాగితంతో సమానమని ఆ రోజు ఆ జీవోను చింపేశాను. రూ. 20 కోట్లు పెట్టి మత్స్యకారులకు జెట్టీలు ఏర్పాటు చేస్తే వలసలను నిరోదించవచ్చు. దీనిపై ఎవరూ ఆలోచన చేయరు. దాదాపు 400 బ్యాక్ లాగ్ పోస్టులు ఖాళీగా ఉండిపోయాయి. బీసీలు గనుక ఉద్యమిస్తాను అంటే నేను అండగా ఉంటాను. ఎక్కడికి రమ్మన్నా అక్కడికి వచ్చి ఒక రోజు దీక్షకు కూర్చుంటాను.

**తూర్పుగోదావరి జిల్లాలో సక్సెస్ అయ్యింది**

నేను ఏ ఒక్క కులానికి చెందిన నాయకుడిని కాదు. అన్ని కులాలకు చెందిన నాయకుడిని. తూర్పుగోదావరి జిల్లాలో కాపులకు, శెట్టిబలిజలకు పడదన్నారు. 2 వారాలు అక్కడ కూర్చొని సయోధ్య చేశాను. దాని ఫలితంగా శెట్టిబలిజల పండగకు కాపులు శుభాకాంక్షలు చెప్పే పరిస్థితి మారింది. చాలా దూరదృష్టితో సోషల్ ఇంజనీరింగ్ చేశాను. నన్ను అన్ని కులాలకు చెందిన నాయకుడిగా చూస్తారు. నిజంగా నన్ను కాపులు ఓన్ చేసుకొని ఉంటే ఓడిపోయేవాడిని కాదు. గోదావరి జిల్లాల్లో జనసిన పార్టీకి వచ్చిన ఓట్లలో సగానికి పైగా బీసీలు వేసినవే, ముఖ్యంగా మత్స్యకారులు అండగా నిలబడ్డారు. ఎప్పుడైతే చీసీలకు ఆర్థిక పరిపుష్టి వస్తుందో అప్పుడు రాజకీయ సాధికారిత వచ్చి తీరుతుంది. వైసీపీ, టీడీపీ నాయకులు ఆర్థికంగా పరిపుష్టిగా ఉంటారు కనుకే వాళ్లు బలంగా ఆటలాడుతారు. మనం ముందు ఆర్థిక పరిపుష్టి సాధించాలి. బీసీలు రాజకీయ సాధికారిత ఎలా ఇవ్వాలి? ఆర్థిక పరిపుష్టికి ఎలాంటి చర్యలు తీసుకోవాలి? విద్య పరంగా ఎలాంటి మార్పులు తీసుకురావాలని జనసేన ముసాయిదా రూపొందిస్తోంది. బీసీల గెలుపు జనసేన గెలుపు, వాళ్లను అధికారంలోకి తీసుకురావాలని తపిస్తున్నాను" అన్నారు.

## పార్టీ కోసం కష్టపడ్డ వారిని అధిష్టానం గుర్తిస్తుంది : గాదె వెంకటేశ్వరరావు



**గుంటూరు (జనస్వరం) :** పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మక చేపట్టిన మూడో విడత క్రియాశీలక సభ్యత నమోదు కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ నుంచి దాదాపు 4000 సభ్యత్వాలు చేసి ప్రజలను పార్టీలో భాగస్వాములు చేసిన క్రియాశీలక వాలంటరీకి అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు గారు ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో వాలంటీర్లుగా కష్టపడ్డ వారందరినీ ఘనంగా సత్కరించి పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తుపెట్టుకుంటుందని అన్నారు. ఈనెల 14న మచిలీపట్నంలో నిర్వహించే పార్టీ ఆవిర్భావ సభకు ప్రతి ఒక్క జనసేన నాయకుడు, జనసైనికులు, వీర మహిళలు, పవన్ కళ్యాణ్ అభిమానులు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు, టౌన్ అధ్యక్షుడు, మండల అధ్యక్షులు, మండల కార్యవర్గ సభ్యులు, గ్రామ అధ్యక్షులు, క్రియా వాలంటీర్లు, జన సైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## జి.దొంతమురులో జనసేన పార్టీలోకి చేరికలు



**అనపర్తి (జనస్వరం) :** పలువురు ప్రముఖులు జనసేన పార్టీలో చేరిక జి.దొంతమురు గ్రామ పంచయతీ బాలవరం గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ బిసి నాయకులు గుబ్బల రాము, సింగం పల్లి గ్రామానికి చెందిన వైసిపి యువ నాయకుడు సిరిగిరెడ్డి దొరబాబు. పెద్ద పూడి మండలం జి.మావిడాడకి చెందిన యాదవ సంఘం ఉపాధ్యక్షుడు కోరం దాసు అప్పలరాజు యాదవ్ జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చాయన్నారు. కులాలను కలుపుకుపోయే విధానాలు నచ్చి జనసేన పార్టీ ఇంఛార్జి మర్రెడ్డి శ్రీనివాస్ రావాడ నాగు చేతుల మీదుగా జన సేన తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండల అధ్యక్షులు వీరాస్వామి, సత్తిబాబు, వీరబాబు, ప్రసాద్ రెడ్డి, జనసేన సీనియర్ నాయకులు కొండయ్య గోవిందు, సుంకర బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## 12,000 నుంచి 15,000 బైకులు వేసుకొని ఆటోనగర్ పాయింట్ వద్దకు చేరుకోని వారాహితో కలిసి సభకు రావాలి

**- మహిళలు వారాహి వద్ద పవన్ కళ్యాణ్ కి పెద్ద ఎత్తున స్వాగతం పలకాలి**

**విజయవాడ, మార్చి 11 (నవభూమి) :** జనసేన పార్టీ 10వ ఆవిర్భావ సభను విజయవంతం చేయడానికి విజయవాడ పశ్చిమ, సెంట్రల్ నియోజకవర్గ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసిన జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ పోతిన వెంకట మహేష్ అన్నారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ పశ్చిమ, సెంట్రల్ నియోజకవర్గం లోని ప్రతి డివిజన్ నుంచి 200 బైకులు అంటే 43 డివిజన్ల నుంచి 8600 బైకులు తూర్పు నుంచి ఒక 4000 మొత్తం 12,000 నుంచి 15 వేల బైకులు వేసుకొని ఆటోనగర్ పాయింట్ వద్దకు చేరుకోవాలని, మహిళలు వారాహి వద్ద పవన్ కళ్యాణ్ కి పెద్ద ఎత్తున స్వాగతం పలికేందుకు ఏర్పాటు చేయాలని, ఆటోనగర్ పాయింట్ వద్ద వారాహితో కలిసి సభకు రావాలని ఆటోనగర్ గేట్ పాయింట్ వద్ద పెద్ద ఎత్తున స్వాగతం పలకాలని డివిజన్ అధ్యక్షులు డివిజన్ కమిటీతో సమావేశం ఈరోజు రేపు ఏర్పాటు చేయాలని, పదో ఆవిర్భావ సభతో రాష్ట్ర రాజకీయాల్లో ఒక్కసారిగా మారిపోతాయని అందుకనే వైసీపీకి చెందిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి భయం పట్టుకుందని పవన్ పేరు ఎత్తితేనే ఉలిక్కి పడుతున్నారని, రాబోయే ఎన్నికల్లో వైసీపీని బంగాళాఖాతంలో కలిపేయడం ఖాయమని, ఈ అవినీతి, అరాచక, అక్రమ పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు ఇప్పటికే సిద్ధమయ్యారని పవన్ వెంట అన్ని వర్గాల ప్రజలు నడుస్తున్నారని, కౌలు రైతుల ఆపద్బాంధవుడని మహిళా సమస్యలపై నిరంతరం పోరాడుతున్నారని, యువతకు అన్ని వర్గాల ప్రజలకు పవన్ కళ్యాణ్ కాపు కాస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో పవన్ సునామీని ఎవరు అడ్డుకోలేరన్నారన్నారు. అనంతరం నాయకులతో కలిసి పదవ ఆవిర్భావ సభకు సంబంధించిన గోడ పత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గ నాయకులు బొలిశెట్టి వంశీ, నగర ఉపాధ్యక్షులు వెన్న శివశంకర్, కామల్ల సోమనాదం, డివిజన్ అధ్యక్షులు పొట్నూరి శ్రీనివాసరావు, రెడ్డిపల్లి గంగాధర్, ఆకుల రవిశంకర్, సిగ్నం శెట్టి రాము గుప్తా, మల్లెపు విజయలక్ష్మి, తిరపతి అనూష, నల్లబెల్లి కనకారావు, కూరాకుల సురేష్, కెంబూరి కృష్ణ, బాడిత శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# పవన్ కళ్యాణ్ ఆశయ పోరాట స్ఫూర్తికి ఆకర్షితులై భారీ చేరికలు

**విజయవాడ (జనస్వరం) :** 46వ డివిజన్ సాయి రాం సెంటర్ నాగమ్మ సత్రం వద్ద బెవర. లోకేష్ తో 100 మంది యువత, స్థానిక పెద్దలు గోపిశెట్టి.వెంకన్నలు పవన్ కళ్యాణ్ ఆశయ పోరాట స్ఫూర్తిగా ఆకర్షితులై పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి పోతన వెంకట మహేష్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. వీరికి పోతిన మహేష్ స్థానిక డివిజన్ అధ్యక్షులు షేక్ షర్మిల అమీర్ భాష సమక్షంలో కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వీరికి తొందర్లోనే పార్టీలో పదవుల కేటాయించి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ముందుగా కలరా ఆసుపత్రి సెంటర్ వద్ద నుంచి తీన్మార్‌తో భారీ ర్యాలీ నిర్వహించినారు, వేదిక వద్దకు చేరుకున్న మహేష్ బెవర లోకేష్, మిత్ర బృందం భారీ గజమాలతో సత్కరించారు. అనంతరం మహేష్ మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలుగా పవన్ కళ్యాణ్ పార్టీని చాలా బలంగా నడుపుతున్నారని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్నారని కౌలు రైతులను ఆదుకున్న ఆపద్బాంధవుడని రాష్ట్ర రాజకీయాలు పవన్ కళ్యాణ్ చుట్టూనే తిరుగుతున్నాయని రాబోయే ఎన్నికల్లో వైసీపీ ఓటమి తధ్యమని అలాగే పశ్చిమ నియోజకవర్గంలో నాలుగు సంవత్సరాలుగా నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్నామని అనేక సమస్యలపై జనసైనికులు



నాయకులు వీర మహిళల మద్దతు పోరాటం చేశామని అనేక విజయాలు సాధించామని వాటిలో ప్రధానంగా అమ్మవారి ఆలయంలో చోరీకి గురైన మూడు సింహాలు ఘటన దుర్గా బ్యాంక్ బోగవల్లి సత్రం ట్రస్ట్ మరుపిల్ల చిట్టి కాంగ్రెస్ ఆఫీస్ వీఎంసి కార్యాలయంలో 150 ఉద్యోగాల అమ్మకం కేటి రోడ్ అస్లాం మృతి కేసు గాలిబ్ షాహీబ్ దర్గా భూములు, సితార సెంటర్ వద్ద వంగవీటి మోహన రంగా కాంస్య విగ్రహం ఏర్పాటు ముసాఫిర్ ఖానా ఇలా అనేక అంశాలపై పోరాటం చేశామని అన్యాయం జరిగిందంటే కులం మతం పార్టీ చూడకుండా బాధితులు తరఫున పోరాటం చేశామని వారికి అండగా నిలబడి ఉపశమనం కల్పించామని పశ్చిమ నియోజకవర్గంలో జనసేన పార్టీ చూసిన పోతిని మహేష్ చూసిన వెల్లంపల్లి శ్రీనివాస్ కు ప్యాంటు తడిసిపోతుందని అందుకనే గత వారం పశ్చిమ నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయం వద్ద బ్యానర్లను అర్ధరాత్రి పూట వందల మంది ప్రభుత్వాధికారుల అడ్డం పెట్టుకుని తొలగించారని ఇది చూస్తేనే వెల్లంపల్లి. శ్రీనివాస్‌కు భయం ఏ స్థాయిలో పట్టుకుందో అర్థమవుతుందని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పార్టీ తరఫున పశ్చిమ నియోజకవర్గంలో 25వేల మెజార్టీతో తాను గెలిచి తీరుతానని మహేష్ ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక డివిజన్ అధ్యక్షులు షేక్ షర్మిల అమీర్ భాష మాట్లాడుతూ రాబోయే నెలలో మరొక 200 మంది ఎస్సీ, ఎస్టీ ముస్లింలను పార్టీలో చేర్చి స్థానికంగా పార్టీని మరింత బలోపేతం చేస్తామని ఈ చేరికలతో వైఎస్ఆర్సిపి పార్టీకి చలి జ్వరం పట్టుకుంటుందని సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బేవర లోకేష్ తో పాటు మధు సాయి శ్రీను అంజ ఈ కార్యక్రమ నిర్వహణకు ఎంతో శ్రమించారని మహేష్ వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బాదర్ల శివ, బుద్ధన ప్రసాద్, శ్రీరామ్ శ్రీనుబాబు జగదీష్, కరిముల్లా, వడ్డాది రాజేష్‌తో పాటు డివిజన్ అధ్యక్షులు నల్లబెల్లి. కనకారావు, బొమ్ము రాంబాబు, పొట్నూరి శ్రీనివాసరావు, రెడ్డిపల్లి గంగాధర్, సోమి గోవింద్, సింగరేణి శెట్టి రాము గుప్తా, నగర అధికార ప్రతినిధి స్టాలిన్ శంకర్, బొట్టు. సాయి, పులిచేరి రమేష్, దాసిన జగదీష్, పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారస్తులకు అండగా నిలుస్తాం

### పవనన్న ప్రజాబాటలో జనసేన పార్టీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయ కులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగు తున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 294వ రోజున 46వ డివిజన్ లస్సీ సెంటర్‌లో జరిగింది. ఈ ప్రాంతంలో ప్రతి ఇంటినీ సందర్శించి సమస్య లను అధ్యయనం చేసిన కేతంరెడ్డి ఆ సమస్యల పరిష్కారం దిశగా తమవంతు పోరా టం చేస్తామని ప్రజలకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరులో లస్సీ సెంటర్, కాపు వీధి, ట్రంక్ రోడ్డు ప్రాంతాలు పురాతన రోజుల నుండి నేటి వరకు నగర ఆర్థిక పురోగతికి చిహ్నా లు అని పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కార్పొరేట్ వ్యాపార సంస్థల పోటీని తట్టుకుంటూ నిలబడే పరిస్థితులు ప్రస్తుతం ఏర్పడినాయ న్నారు. వ్యాపారులకు వ్యాపారాభివృద్ధి నిమిత్తం వైసీపీ ప్రభుత్వం నుండి ఎలా ంటి సాయం లేదని, పైపెచ్చు కోవిడ్ సందర్భంలో తీవ్ర ఇబ్బందులకు గురి చేసారని గుర్తు చేసారు. పవనన్న ప్రభుత్వంలో పరిస్థితులు ఇలా ఉండ వని, నగరంలో ప్రతి వ్యాపారస్తునికి అండగా నిలుస్తామని, అందరి ఆశీస్సు లతో పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కాబోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధితులను పరామర్శించిన జనసేన నాయకులు



**ఆమదాలవలస, (జనస్వరం) :** ఆమదాలవలస నియోజకవర్గం, సింగన్నపాలెం గ్రామంలో సురాపు అప్పమ్మ పూరిళ్లు అగ్ని ప్రమాదంలో కాలిపోయి వస్తువులు, సొంతగా అంత వయసులో పండించుకున్న పంట, కూలిపని చేసి సంపాదించిన నగదు దగ్ధమైంది. ఈ విషయం తెల్సుకున్న జనసేన నాయ కులు ఎంపీటీసీ సిక్కోలు. విక్రమ్, దూబ.సంగం నాయుడు, రుద్ర, కార్యకర్త లు కాలిపోయిన పూరిల్లూ దగ్గరికి వెళ్ళి జరిగిన విషయం తెలుసుకొని అప్ప మ్మా కి ఆర్థిక సాయం చేయడం జరిగింది. అలాగే కొల్ల.జయరామ్, కొత్తగా ఇల్లు నిర్మించడానికి జనసేన నాయకులు అండగా ఉంటారని అప్పమ్మ అవ్వకి మాట ఇచ్చి కొండంత బరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

**శ్రీకాళహస్తి (జనస్వరం) :** గోవిందరావుపల్లి పంచాయతీలోని మాదిరిపల్లి గ్రామం మధ్యలో ఉన్న పురాతన చింత చెట్టుకి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు అంటించడంతో చెట్టు కుప్పకూలి ఇళ్ళపై పడడం వల్ల 3,4 ఇల్లు కూలిపోవడం జరిగింది. గ్రామస్థులు సమాచారం ఇచ్చిన వెంటనే శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి వినుత కోటా ఆ గ్రామానికి చేరుకుని యం.ఆర్.ఓతో ఫోన్లో సమస్య తెలియజేసి రెవెన్యూ అధికారులను పంపి మంటలు ఆర్పించాలని, కూలిన చెట్టును తొలగించాలని కోరడం జరిగింది. స్పందించిన యం.ఆర్.ఓ వెంటనే వి.ఆర్.ఓను పంపడం జరిగింది. విరిగిన చెట్టు కొమ్మలకు తొలగించడం కొరకు గ్రామస్థులకు వినుత రూ.5,000 ఆర్థిక సాయం చేశారు. గ్రామంలోని స్కూల్ ఉన్నా కూడా మూతబడి ఉందని స్కూల్ లేక 30 మంది పిల్లలు 2 కి.మీ నడిచి వెళ్తున్నట్టు మహిళలు సమస్యను తెలిపారు. తప్పక కలెక్టర్‌కి స్కూల్ సమస్య తెలిపి పరిష్కారం కొరకు జనసేన పోరాడుతుందని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు దండి రాఘవయ్య, నాయకులు శ్రీనివాసులు, రవి కుమార్ రెడ్డి, జనసైనికులు బాలాజీ, శివ తదితరులు పాల్గొన్నారు.



## పంట బోదే సమస్యను పరిష్కరించడానికి రంగంలోకి దిగిన జనసేన



**ఏలూరు (జనస్వరం) :** 18వ డివిజన్ లోని పంట బోదే సమస్యను పరిష్కరించాల్సిందిగా జనసేన కార్యక్రమంగా గత నెల ఫిబ్రవరి 10వ తేదీన నగరపాలక సంస్థ అధికారులకు అల్టిమేట్ జారీ చేశామని జనసేన ఏలూరు నియోజకవర్గ ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు డిమాండ్ చేశారు.. తదుపరి 15 రోజులు దాటిన ఈ సమస్యకు పరిష్కారం లభించకపోవడంతో నగర పాలక సంస్థ కమిషనర్ కు, నగర మేయర్ కు, ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులకు మీడియా ద్వారా 18వ డివిజన్లోని పంట బోదే సమస్యను వినిపించారు విన్నవించారు. అయినప్పటికీ 18వ డివిజన్లో పంట బోదె సమస్య పరిష్కారం కాకపోవడంతో ఈనెల 7 వ తేదీన పంట బోదే సమస్యను తామే స్వయంగా చేస్తామని హెచ్చరించడం జరిగింది.. పంట బోదే లోని మురుగును జన సైనికులే స్వచ్ఛందంగా చేపట్టి, డివిజన్లో ప్రజల ఆరోగ్యానికి హానికరంగా తయారైన పంట బోదెలోని పూడికను తొలగించి ప్రజా సమస్యను సత్కరించడానికి మంగళవారం జన సైనికులు ఉద్యమించి, జెసిబి తో పంట కాలువలోని మురుగును తొలగించి, 18 డివిజన్లను ప్రజల సమస్యలను జనసేన ఏలూరు నియోజకవర్గ ఇంచార్జ్ రెడ్డి అప్పలనాయుడు నేతృత్వంలో పంట బోదే సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా డివిజన్ ప్రజలు మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా సమస్యలను నాయకులు విని, చూస్తాం, చేస్తామని అంటున్నారు తప్ప, తమ సమస్యలకు పరిష్కారం లభించలేదని, ఈరోజు జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ రెడ్డి అప్పలనాయుడు నాయకత్వంలో జనసైనికులు పెద్ద ఎత్తున పాల్గొని తమ సమస్యలను పరిష్కరించడం పట్ల జనసేన పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కస్తూరి సాయి తేజస్విని, నగర అధ్యక్షుడు నగిరెడ్డి కాశీ నరేష్, ఉపాధ్యక్షులు గుబ్బల నాగేశ్వరరావు,సుందరనీడి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, కావూరి వాణిశ్రీ, పల్లి విజయ్, అధికార ప్రతినిధి అల్లు సాయి చరణ్, కోశాధికారి పైడి లక్ష్మణరావు, కార్యదర్శి కందుకూరి ఈశ్వర రావు, ఎట్రించి ధర్మేంద్ర, బొత్స మధు,సరళ, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ చిత్తిరి శివ,కోలా శివ,1 టౌన్ మహిళ ప్రెసిడెంట్ కోలా సుజాత, సెక్రటరీ పండు ప్రమీల రాణి, 2 టౌన్ మహిళ ప్రెసిడెంట్ జొన్నలగడ్డ సుజాత, సంయుక్త కార్యదర్శి తుమ్మపాల ఉమాదుర్గ, నాయకులు రెడ్డి గౌరీ శంకర్, వీరంకి పండు, రాపర్తి సూర్యనారాయణ, బుద్ధా నాగేశ్వరరావు, జంగం కృపానందం, తేజ ప్రవీణ్, భూపతి బాబు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనసైనికుడిని పరామర్శించిన భీమిలి జనసేన ఇంచార్జ్ డా. సందీప్ పంచకర్ల



**భీమిలి (జనస్వరం) :** భీమిలి నియోజకవర్గం మత్స్యకార గ్రామమైన నాగమయ్యపాలెం జనసైనికుడు తీవ్ర అస్వస్థకు గురయ్యారు. ఈ విషయం గ్రామ మత్స్యకార నాయకులు బొడ్డు రాజు ద్వారా భీమిలి జనసేన ఇంచార్జ్ డా. సందీప్ పంచకర్ల తెలుసుకుని ఆయన చికిత్స కోసం కేజీహెచ్ లో తగు ఏర్పా ట్లు చేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాన్ని పరామ ర్శించి, డాక్టర్లతో మాట్లాడి రావడం జరిగిందన్నారు. అన్నీ విధాలా జనసైని కునికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైజాగ్ జన సేన నాయకులు శివప్రసాద్ తదితర జనసైనికులు పాల్గొన్నారు.

# జనసేన ఆవిర్భావ సభను విజయవంతం చేయాలి

### - పిలుపునిచ్చిన మంగళగిరి ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు

**మంగళగిరి (జనస్వరం) :** జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగం చైర్మన్ మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ కార్యాలయంలో జనసేన పార్టీ 10వ ఆవిర్భావ దినోత్సవం కి సంబంధించిన చలో మచిలీపట్నం పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ నెల 14న మచిలీపట్నంలో నిర్వహించనున్న జనసేన ఆవిర్భావ సభ ఏర్పాట్లు భారీగా జరుగుతున్నాయని, ఈ సభలో జనసైనికులు భారీగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు



నిచ్చారు. జనసేన ఆవిర్భావ సభ పోస్టర్‌ను పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించడం జరిగిందని, భవిష్యత్ ఆశల వారధి జనసేన ఆవిర్భావ సభ అని పేర్కొన్నారు. ఈ వేదిక నుంచే భవిష్యత్ రాష్ట్ర రాజకీయాలకు పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేస్తారన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించడమే జనసేన లక్ష్యమన్నారు. రాబోయే ఎన్నికలకు జనసైనికులు ఎలా సిద్ధం కావాలో పవన్ కళ్యాణ్ ఈ సభ ద్వారా దిశా నిర్దేశం చెయ్యనున్నారని, భావితరాలకు ఎలాంటి భరోసా కల్పిస్తే మెరుగైన భవిష్యత్ అందించగలం అనే అంశాలపై జనసేన పార్టీ నుంచి ప్రజల్లోకి ఒక బలమైన సందేశం పంపించేలా ఈ ఆవిర్భావ దినోత్సవ సభ ఉంటుందని స్పష్టం చేశారు. మంగళగిరి నియోజకవర్గం నుంచి మచిలీపట్నం సభా ప్రాంగణముకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచార రథం వారాహితో వేలాది మంది బైక్ ర్యాలీతో సభా ప్రాంగణంకు చేరుకుంటారు. అలాగే, రాబోయే ఎన్నికలకు మానిఫెస్టో ఎలా ఉండాలని ఆవిర్భావ దినోత్సవ సభ కంటే ముందే జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో అన్ని కమ్యూనిటీ పెద్దలతో సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలు తెలుసుకొని, మన పార్టీ అధికారంలోకి వచ్చినాక మనమేం చేయాలి అన్నదానిమీద జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సమావేశం నిర్వహించనున్నారన్నారు.

